


# ఏయూ లుక్స్

తెలుగు వార పత్రిక

ఆంధ్ర విశ్వవిద్యాలయం, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్


ANDHRA UNIVERSITY
Accredited by NAAC With 'A' Grade
ISO 9001:2015 Certified

aulooks@andhrauniversity.edu.in
aulooks.vizag@gmail.com

ఫోన్ : 0891- 2844000

జులై 3- 9, 2022

Chief Patron : Prof. P.V.G.D. Prasad Reddy | Chief Editor Prof. K.Samatha | Publisher : Prof. V.Krishna Mohan | సంపుటి : 1 | సంచిక : 22 | పేజీలు : 8

## ప్రభుత్వ సహకారంతో
# అల్లూరి అధ్యయన కేంద్రం అభివృద్ధి

- ఏయూలో అల్లూరి పాలరాతి విగ్రహం ఆవిష్కరణ
- పాడేరు అరకులో డిజిటల్అధ్యయన కేంద్రాలు
- ఏయూ వీసీ ఆచార్య పీవీజీడి ప్రసాదరెడ్డి

**ఏయూ న్యూస్, జూలై :** ప్రభుత్వ సహకారంతో అల్లూరి సీతారామరాజు చరిత్ర, ఆదివాసీ అధ్యయన కేంద్రాన్ని అభివృద్ధి చేస్తామని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి అన్నారు. సోమవారం ఉదయం ఏయూలోని అల్లూరి సీతారామరాజు 125వ జయంతిని పురస్కరించుకుని అల్లూరి పాలరాతి విగ్రహాన్ని ఆవిష్కరించారు. అనంతరం వీసీ ప్రసాద రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్ మోహన రెడ్డి సూచనలతో ఏయూలో సీతారామరాజు మిగతా 2లో

## ఏయూ న్యాయ కళాశాలలో
# మొక్కలు నాటిన విద్యార్థులు



ఆంధ్రవిశ్వవిద్యాలయం కాలేజ్ ఆఫ్ లా ఫైనల్ ఇయర్ పూర్తి చేసిన వి ద్యార్థులు ఎల్.ఎల్.బి విద్యార్థులు కళాశాలల ప్రాంగణంలో మొక్కలు నాటారు . ఈసందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య వి . విజయలక్ష్మీ మొక్కనాటి ప్రారంభించారు . అనంతరం మాట్లాడుతూ కళాశాల ప్రాంగణంలో ప్రతిఒక్కరూ మొక్కలు నాటాలన్నారు . ఈ కార్యక్రమంలో ఆచార్య సూర్యప్రకాశరావు , డాక్టర్ కె . సీతామహాలక్ష్మీ , డాక్టర్ ఎల్.వి.కె. ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

-ఏయూ న్యూస్

## ఏయూలో ఘనంగా
# వై.ఎస్ జయంతి వేడుకలు

వార్త 5 లో



# విద్యార్థులకు సత్వర సమర్ధ సేవలు అందించాలి

- కారుణ్య నియమకాలలో 58 మందికి ఉద్యోగాలు
- ఉత్తర్వులు అందజేసి అభినందించిన అధికారులు




**ఏయూ న్యూస్, జూలై :** ఆంధ్రవిశ్వవిద్యాలయంలో విద్యార్థులకు సత్వర, సమర్ధ సేవలు అందించే దిశగా ప్రతీ ఉద్యోగి పనిచేయాలని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి అన్నారు. శుక్రవారం ఉదయం ఏయూ సెనేట్ మందిరంలో 58 మందికి కారుణ్య నియమకాలుచేసారు. ఈ సందర్భంగా వీరిని ఉద్దేశించి మాట్లాడుతూ నేడు ప్రైవేటు విశ్వవిద్యాల యాలతో పోటీపడుతూ పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. అప్పగించే బాధ్యతను ఒక సవాలుగా స్వీకరించి, సమర్ధవంతంగా నిర్వర్తించాలన్నారు. కొత్తగా ఉద్యోగంలో చేరిన వారికి రెండు వారాల శిక్షణ తరగతులను నిర్వహిస్తామన్నారు. విశ్వవిద్యాలయ వ్యవస్థ బాగుండాలని ప్రతీ ఉద్యోగి కోరుకోవాలన్నారు. ఎన్నో అవరోధాలు ఎదురైనా రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్ మోహన రెడ్డి అదించిన సహకారంతో ఉద్యోగాలు ఇవ్వడం సాధ్యపడిందన్నారు. ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలుపుతూ వారి తండ్రి మాజీ ముఖ్యమంత్రి మిగతా 3లో

# ఫార్మా విద్యార్థులకు తీపి కబురు

వార్త 5 లో



## గాంధీ కమ్యూనికేషన్‌పై రెండు వారాల ఓరియంటేషన్ కోర్సు

వార్త 3 లో



# ప్రభుత్వ సహకారంతో అల్లూరి అభివృద్ధి కేంద్రం అభివృద్ధి





▶▶ మొదటి పేజీ తరువాయి

అధ్యయన కేంద్రం అభివృద్ధి చేయడం జరుగుతోందన్నారు. త్వరలో కేంద్రం సేవలను వేగవంతం చేస్తామన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ సూచించిన విధంగా డిటిటల్ విద్యను ప్రోత్సహిస్తూ త్వరలో అరకు, పాడేరులలో ఏయూ డిజిటల్ పీజీ సెంటర్‌లను ఏర్పాటు చేస్తుందన్నారు. వీటిని అల్లూరి అధ్యయన కేంద్రంతో అనుసంధానం చేస్తూ మన్యంలో అల్లూరి, ఆదివాసీలపై విస్తృత స్థాయిలో పరిశోధనలు జరపడానికి అవకాశం కలుగుతుందన్నారు. యువతరానికి స్ఫూర్తిని కలిగించే నాయకునిగా అల్లూరి నిలుస్తారన్నారు. పెద్ద ఆశయాలను ఏర్పరచుకుని, సమగ్రతతో పనిచేస్తూ మంచి నాయకులుగా ఎదగాలని ఆకాంక్ష వ్యక్తం చేశారు. అల్లూరి అధ్యయన కేంద్రాన్ని మరింత బలోపేతం చేసే చర్యల్లో భాగంగా చెయిర్ ప్రొఫెసర్‌ను ఏర్పాటు చేస్తామన్నారు. వీరితో పాటు మరికొంత మంది పరిశోధకులను స్టైఫండ్ ఇస్తూ నియమిస్తామన్నారు. కోవిడ్ కారణంగా కేంద్రం సేవలు పరిమితంగా చేపట్టామని, త్వరలో వీటిని పూర్తిస్థాయిలో నిర్వహించడం జరుగుతుందని ప్రకటించారు. తద్వారా కేంద్రం బలోపేతం కావడం, విభిన్న కోణాల్లో పరిశోధనలు జరపడం సాధ్యపడుతుందన్నారు. విశ్వవిద్యాలయం అభివృద్ధికి దాతలు, సహృదయులు అందిస్తున్న సహకారం, తోడ్పాటు వెలకట్టలేనివన్నారు.

నెడ్‌క్యాప్ చైర్మన్ కె.కె రాజు మాట్లాడుతూ గిరిజనుల హక్కులు, మానప్రాణాల రక్షణకు పోరాటం చేసి వారికి అండగా అల్లూరి నిలచారన్నారు. ఆదివాసీలకు యుద్ధవిద్యలను నేర్పి, ఆయుధాలు కలిగిన బ్రిటీషు సైనికులకు సైతం చెమటలు పట్టించిన మహాయోధునిగా అల్లూరి నిలచిపోతారన్నారు.



విదేశీయులు సైతం అల్లూరి పోరాట వ్యూహాలను చూసి నివ్వెరపోయి, వాటిపై అధ్యయనం చేసాయన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి మరో అడుగు ముందుకు వేసి రాష్ట్రంలో ఒక జిల్లాకు అల్లూరి పేరును పెట్టి మన్యం వీరునికి అపూర్వ గౌరవాన్ని అందించారన్నారు. విద్యల దేవాలయంగా నిలచే ఏయూలో అల్లూరి విగ్రహం పెట్టడం ఆనందాన్నిచ్చిందన్నారు.

అనంతరం ఏయూ విద్యార్థులు అల్లూరి పోరాటం, బ్రిటీషువారిపై చేసిన దాడులు, ఆదివాసీలకు అండగా నిలచిన సన్నివేశాలతో ప్రనదర్శించిన నాటిక అందరినీ ఆకట్టుకుంది. అల్లూరి జయంతిని పురస్కరించుకుని నిర్వహించిన వక్తృత్వ, వ్యాసరచన, పోస్టర్ ప్రిపరేషన్ పోటీలలో విజేతలకు బహుమతులను ప్రధానం చేశారు.

కార్యక్రమంలో ఏయూ మాజీ వీసీ జి.ఎస్.ఎన్ రాజు, రెక్టార్ ఆచార్య కె.సమత, విగ్రహదాత ఎస్.అనంతరామ్, ఏయూ పాలక మండలి సభ్యులు ఆంజనేయవర్మ, ఎస్.వి.ఎస్.ఎస్ రామచంద్ర రాజు, డాక్టర్ కరణం సత్యనారాయణ, యు.రామకృష్ణ రాజు, పాలక మండలి సభ్యులు టి.శోభశ్రీ, క్రిష్ణమంజరి పవార్, జేమ్స్ స్టీఫెన్, ప్రిన్సిపాల్స్ ఆచార్య పేరి శ్రీనివాస రావు, వై.రాజేంద్ర ప్రసాద్, ఆచార్య వి.విజయలక్ష్మి, ఆచార్య ఎస్.కె భట్టి, లీడర్ రమణమూర్తి, యు.రామక్రిష్ణరాజు, క్షత్రియ సంక్షేమ సంఘం ప్రతినిధులు డి.ఎస్ వర్మ, ఎం.ప్రసాదరాజు, డి.ఎస్.పి వర్మ, జి.హరి వర్మ, డాక్టర్ డి.రామచంద్ర రాజు, ఏయూ పరిశోధక విద్యార్థి గంట్ల శ్రీనుబాబు, ప్రజా ప్రతినిధులు, డీన్‌లు, అధికారులు, ఆచార్యులు, పరిశోధకులు తదితరులు పాల్గొన్నారు.




ANDHRA UNIVERSITY ALUMNI AAA ASSOCIATION

## ఆంధ్ర విశ్వవిద్యాలయం మేధావుల ఖార్కానా

**ఆంధ్ర విశ్వవిద్యాలయం మేధావుల ఖార్కానా. ఇక్కడ చదివిన ఎంతో మంది మేధావులు దేశ విదేశాలలో తమ ప్రతిభను కనబరచి, ఏయూ ఖ్యాతిని ఖండ ఖండాంతరాలకు విస్తరించారు. అటువంటి మేధావుల్లో ఒకరైన ఎం.ఎ.ఆర్. అన్సారీ గురించి ఈ వారం పూర్వ విద్యార్థిలో ఒక మాటలో తెలుసుకుందాం**

**ఏయూ న్యూస్, జూలై :** ఎం.ఎ.ఆర్. అన్సారీ గుడివాడలో జన్మించారు. గుడివాడలోనే ప్రాథమిక విద్య నుండి పీయూసీ వరకూ పూర్తి చేశారు. అనంతరం 1960లో ఏయూ ఇంజనీరింగ్ కాలేజీలో చేరారు. సివిల్ ఇంజినీరింగ్‌లో బి.ఇ హానర్స్ చేశారు. ఆంధ్రా యూనివర్సిటీలో ప్రథమ స్థానం సాధించారు. 1965లో ఏఎక్స్ఇగా పోర్ట్‌లో చేరారు, డాక్ అండ్ హార్బర్ ఇంజినీరింగ్‌లో పోస్ట్ గ్రాడ్యుయేషన్ చేయడానికి 1968లో ఐఐటీ బొంబాయి వెళ్లారు. ఐఐటీ పూర్తి చేసి,ఈఈగా పదోన్నతి పొందారు. విశాఖ నౌకాశ్రయం ఔటర్ హార్బర్ ప్రాజెక్ట్‌కి బదిలీ అయ్యారు. ఉన్నత విద్య చేసిన ఎం.ఎ.ఆర్ అన్సారీ మంచి అవకాశం అందిపుచ్చుకున్నారు. భారతీయ ఓడరేవుల భవిష్యత్ సముద్ర సాంకేతిక-ఆర్థిక దృష్టిని సుసంపన్నం చేయడానికి ఒక అద్భుతమైన అవకాశం దక్కింది. వీఓహెచ్‌వీ పూర్తయిన తర్వాత 1986లో ఐఐటీ-చెన్నైకి ఓషన్ స్ట్రక్చర్స్‌లో రెండవ పోస్ట్ గ్రాడ్యుయేషన్ కోసం పంపించారు. ఇండియన్ వాటర్‌వేస్ అథారిటీ ఆఫ్ ఇండియాకు ఒకటవ సభ్యుడిగా ఎంపికయ్యారు. దేశవ్యాప్తంగా మంచి జలమార్గాల ద్వారా నాళాలు మరియు కార్గో హ్యాండ్లింగ్ నియంత్రణను ప్రవేశపెట్టడంలో కీలక పాత్ర పోషించారు.



ఎం.ఎ.ఆర్. అన్సారీ

5 సంవత్సరాల డిప్యూటేషన్ యొక్క పరిమిత వ్యవధిలో, ఐడబ్ల్యుఎఐ యొక్క దేశ స్థాయి ఫీల్డ్ నెట్‌వర్క్ కీలకమైన హైడ్రోగ్రాఫిక్ సర్వేలు, టెక్నో-ఎకనామిక్ స్టడీస్, ట్రయల్ బార్జ్ రన్‌లను నిర్వహించ డానికి, వ్యక్తిగత నదులకు ప్రత్యే కమైన జలమార్గం మరియు పోర్ట్ డిజైన్‌లను రూపొందించారు. అనేక ప్రధాన నదీ నావిగేషన్ దేశాల్లో విదేశాలలో స్వీయ శిక్షణ కార్యక్ర మాలు కొనసాగించారు. గంగా, బ్రహ్మపుత్ర, సుందర్‌బన్స్, కృష్ణా/ గోదావరి, వెస్ట్-కోస్ట్ కెనాల్‌లను డే-నైట్ నావిగేషన్ యొక్క పూర్తి ప్రజ్ఞతో వ్యవహరించారు. జాతీయ జలమార్గాలుగా ప్రకటించడానికి అనువైనదిగా గుర్తించడంలో డచ్ టెక్నో-ఆర్థిక సహాయం కూడా ఉపయోగపడింది. ప్రస్తుతం ఐడబ్ల్యుఏఐ ఎంతో అభివృద్ధి సాధిం చింది. దశలవారీగా అభివృద్ధి చేయడం వలన 106 జలమార్గాలు ఏర్పడ్డాయి.

1992లో నౌకాశ్రయానికి తిరిగి వచ్చిన తర్వాత, మరళా పాత మౌలిక సదుపాయాలను ఆధునీకరించడంతో పాటు ప్రైవేటీకరణను ప్రోత్సహించి, వివిధ రకాల డీప్ వాటర్ బెర్తింగ్ నిర్మాణాల ప్రణాళిక, రూపకల్పన, నిర్మాణాన్ని రూపొందించారు. వైజాగ్ పోర్ట్ ద్వారా 37 సంవత్స రాల సుదీర్ఘ ప్రయాణం తరవాత, సాంప్రదాయ ఇన్నర్ హార్బర్ నుండి ఆధునిక ఫిషింగ్ హార్బర్, డీప్ డ్రాఫ్టెడ్ వరకు పోర్ట్ మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయడంలో పాలు పంచుకున్నారు. ఇక్కడ ముఖ్య ఇంజనీర్‌గా పేరు తెచ్చుకున్నారు. దీనికి ఆయన ప్రతిభే కారణం ఔటర్ హార్బర్, చీఫ్ ఇంజనీర్‌గా 2002లో పదవీ విరమణ చేశారు. అనంతరం పోర్టులో కార్గోలో త్రోపుట్ గణనీయంగా పెరిగింది. ఏడాదికి 4 మిలియన్ టన్నుల నుండి దాదాపు 50 ఎంటీపీఏ వరకు పెరిగి దేశంలోని 12 ప్రధాన ఓడరేవులలో విశాఖ పోర్టు 1వ స్థానంలో నిలిచింది.

పదవీ విరమణ తర్వాత ఆయన ప్రతిభను గుర్తించి, కృష్ణపట్నం, మచిలీపట్నం ఓడరేవుల్లో సలహాలు, సూచనలు తీసుకున్నారు. ఈ నేపథ్యంలో 13 సంవత్సరాలకు పనిచేయడానికి అవకాశాలు లభించాయి,

హైదరాబాద్‌లోని హుస్సేన్ సాగర్ సరస్సులో తమ ప్రతిష్టాత్మకమైన బుద్ధ పూర్ణిమ ప్రాజెక్ట్ ల్యాండింగ్ స్ట్రక్చర్‌ల కోసం ఆర్థిక డిజైన్‌లను అందించాలని 1985లో జీఓఏపీ చేసిన పిలుపు మేరకు ప్రతిస్పందించి, ఆనందం వ్యక్తం చేశారు. హ్యూమ్-పైప్స్, యూజ్డ్ రైల్స్, గ్రానైట్ చిప్స్ మరియు ఇసుక వంటి సాంప్రదాయిక పదార్థాలను ఉపయోగించి మొదటి సారి నీటి పునాది నిర్మాణంలో ఒక వినూత్నమైన నిర్మాణం చేపట్టడంలో విజయం సాధించారు. తక్కువ సమయంలో మరియు తక్కువ ధరలో తక్కువ స్టీల్‌ను ఉపయోగించి ఇన్-సిటు-కాంక్రీట్‌తో టాప్ అప్ చేయడానికి పూర్తిగా విజయం సాధించారు. ఈ ప్రాజెక్టులో కీలకమైన భాగం వివిధ నీటి స్థాయిని నిలబెట్టేందుకు సురక్షితమైన ప్రాజెక్టు చేశారు.

2015 నుండి యాక్టివ్ సర్వీస్ నుండి పూర్తి రిటైర్మెంట్ అనంతరం వైజాగ్‌లోని ఇండియన్ మారిటైమ్ యూనివర్శిటీ విద్యార్థులకు గెస్ట్ లెక్చర్ అందిస్తున్నారు.

ఆంధ్ర విశ్వవిద్యాలయం పూర్వ విద్యార్థుల సంఘంలో చేరి వర్సిటీ అభివృద్ధికి కృషి చేస్తున్నామని తెలిపారు. ఆంధ్ర విశ్వవిద్యాలయం ఇంజినీరింగ్ విద్యార్థులకు కూడా గెస్ట్ లెక్చర్‌గా పాఠాలు చెప్పేందుకు ముందుంటానని తెలిపారు.

# ఏయూలో స్వచ్ఛతా పక్వాడా కార్యక్రమం



**ఏయూ న్యూస్, జూలై :** భారత ప్రభుత్వం జాతీయస్థాయిలో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న స్వచ్ఛభారత్ – పరిశుభ్రత (స్వచ్ఛతా పక్వాడ) కార్యక్రమం ఆంధ్ర విశ్వవిద్యాలయం స్టాటస్టిక్స్ బిల్డింగ్ లో విజయవంతంగా నిర్వహించడం జరిగింది. హెచ్.పి.సి.ఎల్. విశాఖ రిఫైనరీ మరియు స్టాటిస్టిక్స్, మ్యాథమెటిక్స్, అప్లైడ్ మ్యాథమెటిక్స్, జనాభా పరిశోధన కేంద్రం విభాగాలు సంయుక్తంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో మూడు విభాగాలకు చెందిన విద్యార్థులు మరియు పరిశోధక విద్యార్థులు పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛభారత్ – పరిశుభ్రత (క్లీన్లీనెస్ డ్రైవ్) పై విద్యార్థులకు అవగాహన కల్పించడమే కాకుండా పరిశుభ్రతపై వారితో ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. అనంతరం విద్యార్థులు పరిశుభ్రతపై కట్టుబడి ఉంటామని హామీ ఇవ్వడమే కాకుండా గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాలలో స్వచ్ఛభారత్ – పరిశుభ్రత పై ప్రజలలో చైతన్యం తీసుకొస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో భారత ప్రభుత్వ పెట్రోలియం మరియు న్యాచురల్ గ్యాస్ మంత్రిత్వ శాఖకు చెందిన స్టాటిస్టికల్ ఆఫీసర్ శివప్రసాద్, ఇంజనీరింగ్ ఇండియా లిమిటెడ్ మేనేజర్ కిషోర్ కుమార్ సాహు, హెచ్.పి.సి.ఎల్. సీనియర్ మేనేజర్ ఎమ్. కాళీ నరసింహం, ఆంధ్ర విశ్వవిద్యాలయం మ్యాథమెటిక్స్, అప్లైడ్ మ్యాథమెటిక్స్ విభాగాధిపతులు డాక్టర్ జి. నానాజీరావు, ప్రొఫెసర్ రాజేంద్ర ప్రసాద్, స్టాటస్టిక్స్ విభాగాధిపతి మరియు జనాభా పరిశోధన కేంద్రం హానరరీ డైరెక్టర్ ప్రొఫెసర్ బి. మునిస్వామి, ఇదే విభాగానికి చెందిన ప్రొఫెసర్ కె. నిరూపమాదేవి, డాక్టర్ ఎల్. వెంకటేశ్వరరావు, జనాభా పరిశోధన కేంద్రం సిబ్బంది, పై విభాగాలకు చెందిన విద్యార్థులు, పరిశోధకు విద్యార్థులు, బోధన మరియు బోధనేతర సిబ్బంది అధిక సంఖ్యలో పాల్గొన్నారు



## విద్యార్థులకు సత్వర సమర్ధ సేవలు అందించాలి

▶▶ మొదటి పేజీ తరువాయి

వై.ఎస్ రాజశేఖర రెడ్డి జయంతి రోజును నియామకపత్రాలను అందించడం జరిగిందన్నారు.రెక్టార్ ఆచార్య కె.సమత మాట్లాడుతూ ఉపాధి పొందిన వ్యక్తి కుటుబానికి పెద్దగా నిలుస్తూ, కుటుంబ బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించాలని సూచించారు. కుటుంబానికి, విశ్వవిద్యాలయానికి మంచి పేరు తెచ్చేదిశగా పనిచేయాలన్నారు. రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోమన్, ఉద్యోగ సంఘాల నేతలు ఆచార్య జాలాది రవి, డాక్టర్ జి.రవికుమార్ తదితరులు ప్రసంగించారు.

## తెలుగు విభాగం అధ్యాపకులకు
# ఓరియంటేషన్ ప్రోగ్రామం



**ఏయూన్యూస్, జూలై:** ఆంధ్ర విశ్వవిద్యాలయం లో తెలుగు విభాగ అధ్యాపకులకు ఓరియంటేషన్ ప్రోగ్రాం నిర్వహించబడింది.తెలుగు శాఖాధిపతి ఆచార్య జర్రా అప్పారావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి విశ్రాంత సీనియర్ తెలుగు ఆచార్యులు, పూర్వ తెలుగు శాఖాధిపతి ఆచార్య వేదుల సుబ్రమణ్య శాస్త్రి హాజరై స్నాత్తకోతర విద్యార్థులకు పాఠ్యాంశాలు ఎలా బోధించాలి,ప్రాచీన సాహిత్య మాధుర్యాన్ని విద్యార్థులకు ఎలా విశ్లేషణ చేస్తే వాళ్ళు జీవితాం తం ఎలా గుర్తించుకుంటారు అనే విషయాలపై కూలంకుషంగా తర్ఫీదు ఇచ్చారు. ప్రస్తుత సమాజం పాశ్చాత్య నాగరికత ప్రభావం తో సాహిత్యానికి తక్కువ ప్రాధాన్యత ఇస్తుందని కానీ మన ప్రాచీన సాహిత్యాన్ని అధ్యయనం చేసినట్లయితే ఎన్నో అమూల్యమైన అంశాలు మానవ జీవితానికి ఉపయోగపడే విధంగా రచించబడ్డాయని ముఖ్యంగా ప్రాచీన సాహిత్యాన్ని చదివి ఆకళింపు చేసుకునే కొద్దీ నూతన దృక్కోణం ఆవిష్కరామవు తుందని దానిని సమాజానికి అందించే భాద్యత అధ్యాపకులపై ఉందన్నారు. జీవన సత్యాలు సాహిత్యం ద్వారానే అందగలవని అది తెలుసుకున్న నాడు మానవజీవితం పరిపూర్ణమౌతుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో తెలు గు ఆచార్యులు డా ఏ సీతారత్నం ,డా ఏ ఈశ్వరమ్మ ,డా బూసి వెంకటస్వామి శ్రీ ఏ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు

## జూలై 31న 2, 5, 10 పరుగు పోటీలు



**ఏయూ న్యూస్, జూలై :** విశాఖ వేదికగా ఎండాడ అథ్లెటిక్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జూలై 31న రెండు, ఐదు, పది కిలోమీటర్లు పరుగు నిర్వహించ నున్నట్లు ఎండాడ అథ్లెటిక్స్ వెల్ఫేర్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు పూర్వ ఆచార్యులు బి. ప్రసాదరావు తెలిపారు. ఈసందర్భంగా పరుగుసంబందించిన గోడపత్రికను ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ జూలై 27 వ తేదీన పరుగులో పాల్గొన్నే క్రీడాకారులు రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. వెల్ఫేర్ అసోసియేషన్ కార్యదర్శి ఎన్ సీత మహాలక్ష్మి మాట్లాడుతూ ప్రతి ఏడాది జూలై 31 వ తేదీ న ఈ ఈవెంట్ నిర్వహిస్తామన్నారు. వెయ్యి మంది క్రీడాకారులు ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఈ సమావేశంలో డాక్టర్ కృష్ణ చైతన్య వైస్ ప్రెసిడెంట్ బలరాం జాయింట్ సెక్రటరీ డి రాజేశ్వరి రెడ్డి, వేణుగోపాల్, ఎండాడ వై ఎస్ఆర్‌సిపి అధ్యక్షులు రామ్మోహన్ పాల్గొన్నారు.



## ఈ వారం డాక్టరేట్లు

### ఇంగ్లీషు డిపార్ట్‌మెంట్‌లో వీరాంజనేయులుకు డాక్టరేట్



**ఏయూ న్యూస్, జూలై :** ఆంధ్ర విశ్వవిద్యాలయం ఇంగ్లీషు డిపార్ట్‌మెంట్‌లో పరిశోధక విద్యార్థి వీరాంజనేయులుకు డాక్టరేట్ లభించింది. ప్రొఫెసర్ టి. నారాయణ పర్యవేక్షణలో డెవెలపింగ్‌ద రీడింగ్‌స్కిల్స్ ఫర్‌ద ఎన్‌హ్యాన్స్‌మెంట్ ఆఫ్ ద కమ్యూనికేషన్ స్కిల్స్ అమాంగ్ ఇంజినీరింగ్ స్టూడెంట్స్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ అనే అంశంపై ఈయన డాక్టరేట్ పొందారు. ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి ప్రొసీడింగ్ అందజేసి, వీరాంజనేయులను అబినందించారు.

## గాంధీ కమ్యూనికేషన్ పై రెండువారాల ఓరియంటేషన్ కోర్సు

### పోస్టర్ ఆవిష్కరించిన ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి



**ఏయూ న్యూస్, జూలై :** ఆంధ్ర విశ్వవిద్యాలయంలోని గాంధీయన్ స్టడీస్ సెంటర్ ద్వారా విద్యార్థుల కోసం "గాంధియన్ కమ్యూనికేషన్"పై రెండు వారాల ఓరియంటేషన్ కోర్సు నిర్వహించబడుతుంది. ఓరియంటేషన్ కోర్సుకు సంబంధించిన పోస్టర్‌ను విడుదల చేసిన వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ పీవీజీడీ ప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ.. ఆయన బోధనలను అర్థం చేసుకునేలా విద్యార్థులకు గాంధేయ కమ్యూనికేషన్ పద్ధతులపై బోధించాలని సూచించారు. వైస్ ఛాన్సలర్ మాట్లాడుతూ వివాదాలను పరిష్కరించడంలో గాంధీయన్ కమ్యూనికేషన్ మరింత ప్రభావవంతంగా ఉంటుందని అన్నారు. గాంధేయ అధ్యయన కేంద్రం డైరెక్టర్ డాక్టర్ చల్లా రామకృష్ణ మాట్లాడుతూ విద్యార్థులకు మాత్రమే ఉచితంగా, సాయంత్రం వేళల్లో కోర్సు నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రతి బ్యాచ్‌కు ముందుగా వచ్చిన వారికి మొదటి ప్రాతిపదికన 30 మంది విద్యార్థులను తీసుకుంటారు. విద్యార్థులు నమోదు కోసం ఆంధ్రా విశ్వవిద్యాలయంలోని స్కూల్ ఆఫ్ సోషల్ సైన్సెస్ భవనంలోని గ్రౌండ్ ఫ్లోర్‌లో ఉన్న గాంధీయన్ స్టడీస్ సెంటర్ డైరెక్టర్‌ను సంప్రదించాలని సూచించారు.

## ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ రీసెర్చ్ విభాగంలో సీనియర్ ఫెలోగా కె. ఆర్ రజని

**ఏయూ న్యూస్, జూలై :** భారత విద్యా మానవ వనరుల మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో నడుస్తున్న ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ ఫిలాసఫికల్ రీసెర్చ్ విభాగం తరుపున పరిశోధన చేయటానికీ సీనియర్ ఫెలో గా అవకాశం కల్పిస్తూ ఆంధ్ర విశ్వవిద్యాలయం ఫిలాసఫీ అండ్ రిలీజియన్ స్టడీస్ విభాగంలో విశ్రాంత సీనియర్ ఆచార్యులు మరియు పూర్వ విభాగాధిపతి అయిన ఆచార్య కాళింగి రెమి రజిని ఎంపిక చేసినట్లు ఫిలాసఫీ అండ్ రెలీజియన్ స్టడీస్ విభాగాధిపతి ఆచార్య వానపల్లి వెంకట్రావు తెలియజేసారు. దేశ వ్యాప్తంగా కేవలం నలుగురుని మాత్రమే



ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ ఫిలాసిఫకల్ రీసెర్చ్ సీనియర్ ఫెలో గా సెలెక్ట్ చేయగా అందులో తను ఒకరని ఆచార్య కాళింగి రెమి రజిని తెలియజేసారు.ఈ రోజు ఫిలాసఫీ విభాగంలో సీనియర్ ఫెలోగా జాయిన్ అయిన ఆచార్య కాళింగి రెమి రజినిని పూర్వ శాఖాధ్యక్షులు ఆచార్య బి రవిబాబు,ప్రస్తుత శాఖాధిపతి ఆచార్య వానపల్లి వెంకట్రావు,ఫిలాసఫీ అండ్ రెలీజియన్ స్టడీస్ బోర్డ్ ఆఫ్ స్టడీస్ ఛైర్మన్ ఆచార్య బూసి వెంకటస్వామి,ఫిలాసఫీ ఆచార్యులు డా యం ప్రసాద్,డా వై దేవదానం తదితరులు అభినందనలు అందజేసారు.

## ఏయూలో యోగా, మెడిటేషన్ సెమినార్



**ఏయూ న్యూస్, జూలై :** ఆంధ్రా యూనివర్సిటీ, ఆనంద్ మార్గ్ ప్రచారక్ సంఘ మేథో వేదిక సంయుక్తంగా ఏయూ యోగా కాన్సియస్‌నెస్ విభాగంలో పునరుజ్జీవనోధ్యమం దినోత్సవ సెమినార్ రెండు రోజులు నిర్వహించారు. మొదటి రోజు ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి కృష్ణమోహన్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీశ్రీ ఆనందమూర్తి శ్రీ ప్రభాత్ రంజన్ సర్కార్ చిత్ర పటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ యోగా మెడిటేషన్‌పై సదస్సు నిర్వహించడంపట్ల అభినందించారు. విశాఖ స్టీల్ ప్లాంట్ రిటైర్డ్ డిప్యూటీ జనరల్ మేనేజర్ నారాయణ పాండా కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. వ్యవస్థాపకులు శ్రీశ్రీ ఆనందమూర్తి స్వర పరచిన ఆనంద సూత్రం ప్రకారం కాస్మిక్ మైండ్ (సమయోగ ఇత్యుక్తో జీవాత్మ, పరమాత్మనా:) ఏకీకృత మనస్సును అని నిర్వచించారు. ఏయూ ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పి.రాజేంద్ర కర్మార్కర్ మాట్లాడుతూ బహుముఖ వ్యక్తి శ్రీశ్రీ ఆనందమూర్తి అందించిన సేవలు ఈ శతాబ్దానికి ఎంతో గొప్పవని, విద్యార్థులు భారతీయ సంస్కృతి, ఆధ్యాత్మిక సాదనను అనుసరించాలని సూచించారు. ఆచార్య కళ్యాణేశ్వరానంద రాజాధియోగ గురించి వివరించారు. ఆనంద మూర్తి గొప్ప యోగపురుషుడే కాదు తత్వ శాస్త్రం భాష, సాహిత్యం, చరిత్ర ఆర్థిక శాస్త్రం మనస్తత్వ శాస్త్రం, సైన్స్, కళ, సంస్కృతి, మెటా ఫిజిక్స్ వంటి 500 పుస్తకాలు రచించారని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో స్టీల్ ప్లాంట్ ఏజీఎం వి.వీ కామేశ్వరరావు పాల్గొన్నారు.

## ఘనంగా విద్యా శాఖా మంత్రి బొత్స జన్మదిన వేడుకలు



**ఏయూ న్యూస్, జూలై :** ఆంధ్ర ప్రదేశ్ విద్యా శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ జన్మదిన వేడుకలు శనివారం ఆంధ్రయూనివర్సిటీలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రెక్టార్ ఆచార్య కె. సమత, రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బొత్స సత్యనారాయణ రాష్ట్ర అభివృద్ధికి చేసిన కృషిని కొనియాడరు. విద్యా శాఖ మంత్రిగా విద్యా వ్యవస్థలో సమూల మార్పులు తీసుకు వచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ విశ్వేశ్వరరావు, ప్రొఫెసర్ చంద్రమౌళి, ప్రొఫెసర్ రాజేంద్ర కర్మార్కర్, ప్రొఫెసర్ సత్యనారాయణ, ప్రొఫెసర్ ఎన్ఏడీ పాల్, ప్రొఫెసర్ ఈశ్వరకుమార్, ప్రొఫెసర్ పేటేటి ప్రేమానందం, ప్రొఫెసర్ టి. శోభశ్రీ, ప్రొఫెసర్ మునిస్వామి, ప్రొఫెసర్ కృష్ణమంజరి పవార్, ప్రొఫెసర్ సిద్దయ్య, ప్రొఫెసర్ ఏడుకొండలు, ప్రొఫెసర్ పుల్లారావు, డాక్టర్ టి. నాగరాజు, డాక్టర్ సత్యనారాయణ, డాక్టర్ రత్నరాజు, డాక్టర్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



## ముగిసిన పునరుజ్జీవనోధ్యమ దినోత్సవ సెమినార్



**ఏయూ న్యూస్, జూలై :** ఆంధ్రా యూనివర్సిటీ యోగా విభాగం, ఆనంద్ మార్గ్ ప్రచారక్ సంఘ మేథో వేదిక సంయుక్తంగా నిర్వహించిన పునరుజ్జీవనోధ్యమం దినోత్సవ సెమినార్ శనివారం ముగిసింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రెక్టార్ ఆచార్య కె. సమత పాల్గొన్నారు. ఈ సందర్భంగా సెమినార్‌కు హాజరైన వారికి ప్రశంశ పత్రాలు అందజేశారు. అనంతరం మాట్లాడుతూ మెడిటేషన్ మానవ జీవితంలో ఒక భాగమై ఉందని ప్రతి ఒక్కరూ సాధన చేసి ఆరోగ్యం కాపాడుకోవచ్చని వివరించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు యోగాలో తర్ఫీదు ఇచ్చేందుకు పలు సెంటర్లు కూడా ఏర్పాటు చేశారన్నారు. యోగా ప్రాథమిక స్థాయి నుండి విద్యార్థులకు నేర్పించే విధంగా శ్యాప్ కృషి చేస్తుందని ఇటీవల యోగా శిక్షకులకు ఉపాధి అవకాశాలు కూడా కల్పించారన్నారు. వీరంతా యోగాలో విద్యార్థులకు తర్ఫీదు అందించే విధంగా కృషి చేస్తున్నారని వివరించారు. శ్రీ ప్రభాత్ రంజన్ సర్కార్ భౌతిక మానసిక, ఆధ్యాత్మిక దేవతలకోసం దీనిని అందరూ ఆచరించడానికి ప్రవేశ పెట్టారన్నారు. ఈ సందర్భంగా అవధూతిక ఆచార్య ఆనంద మధు మాలికా రెక్టార్‌ను శాలువతో సత్కరించారు. ఆర్‌యు తరపున కోల్‌కతా నుండి యోగా నిపుణుడు ఆచార్య సుదత్తానంద, అవధూతికానంద, ఆచార్య మధు మాలిక ఆనంద చిరా మధుర, శిక్షణ పొందిన వారిక కయోషికి, తాండవ వ్యాయామాలు, కీర్తన మంత్ర గానం, బామా నామ కేవలం, ధ్యానం, యోగా సాధన బోధించారు. ఈ సదస్సుకు విశాఖ స్టీల్ ప్లాంట్ ఏజీఎం అయ్యంగిరి కామేశ్వరరావు వ్యాఖ్యాతగా వ్యవహరించారు.

## ఘనంగా డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ వర్ధంతి



**ఏయూ న్యూస్, జూలై :** డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 36 వ వర్ధంతి సందర్భంగా రెక్టార్ ఆచార్య కె. సమత, రిజిస్ట్రార్ ఆచార్య వి. కృష్ణమోహన్, ఆంధ్రవిశ్వవిద్యాలయంలో ఉన్న డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూల మాల వేసి, నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఏయూ ఫార్మా ప్రిన్సిపాల్ ఆచార్య రాజే ఆంధ్రప్రసాద్, ఇసి మెంబర్ డాక్టర్ కృష్ణమంజరి పవార్ , ఏయూ స్టూడెంట్ ఎఫైర్స్ డీన్ ఆచార్య ఎన్. విజయమోహన్, దూరవిద్యాకేంద్రం డైరెక్టర్ ఆచార్య విశ్వేశ్వరరావు, ఏయూ ప్రెస్ అండ్ పబ్లికేషన్ డైరెక్టర్ ఆచార్య టి.వి. కృష్ణ. ఆచార్య అర్జున్. ఆచార్య సత్యనారాయణ, ఆచార్య ఎస్.ఎ.డి పాల్ తదితరులు పాల్గొన్నారు .

## గురు దత్ 97.వ జయంతి వేడుకలు




**ఏయూ న్యూస్, జూలై :** హిందీ సినిమా డైరెక్టరం, నటుడు. నిర్మాత ఆణిముత్యాలులాంటి సినిమాలు అందించిన భావకుడు గురు దత్ 97 వ(1925-2022)జయంతి వేడుకలు శనివారం సాయంత్రం ఏ యూ మానవ వనరుల అభివృద్ధి కేంద్రం సెమినార్ హాల్లో వైజాగ్ ఫిల్మ్ సొసైటీ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. అధ్యక్ష కార్యదర్శి ఆచార్య ఎన్ ఎ డి పాల్. నరవ ప్రకాశరావు గురు దత్ ఫోటో కి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. పాల్ మాట్లాడుతూ గురు దత్ గొప్ప భావాకుడు అని, ఆయన ప్యాసా, కాగజ్‌కి ఫూల్, సీఐడీ సినిమాలు ఇప్పటికీ కళాఖండాలే అన్నారు. హిందీ సినిమాల్లో దత్ ది ప్రతేక శైలి అని కొనియాడారు. నరవ ప్రకాశరావు మాట్లాడుతూ ఆయన తీసినవి తక్కువ సినిమాలే అయినా. అన్నీ ఆణిముత్యం లే అని, దురదృష్ట వశాత్తూ కేవలం 39ఏళ్ల వయసులోనే 1964లో ఆకస్మికంగా మంణించారని విచారం వ్యక్తం చేశారు. సినీ నటి వహీదా రెహమాన్ కు స్టార్‌డవమ్ కల్పించిన గురుదత్ ఆమె ప్రేమలో పడి, ఆమే తో ఎడబాటు కారణంగా అర్ధంతరంగా మరణించారన్నారు. తరువాత నస్రీన్ మున్నీ, కబీర్ నిర్మించి దర్శకత్వం వహించిన డాక్యుమెంటరీ చిత్రం ఇన్ సెర్చ్ ఆఫ్ గురు దత్ ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో సహాయ కార్యదర్శి పి.వి.రమణ..బి.చిన్నారావు... డాక్టర్ జగదీష్ బాబ్జీ.. శ్రీనివాస్ వైస్ ప్రెసిడెంట్ కాశీ విశ్వేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

## ఏయూలో గ్రీన్ గాంధీపై చర్చ



**ఏయూ న్యూస్, జూలై :** ఆంధ్రా యూనివర్సిటీలోని గాంధీయన్ స్టడీస్ సెంటర్‌లో గ్రీన్ గాంధీపై చర్చ జరిగింది. గాంధేయ తత్వవేత్త శ్రీమతి శోభనా స్మృతి గాంధీ పర్యావరణ సూత్రాలపై ప్రసంగించారు మరియు మహాత్మా గాంధీని హరిత రాయబారిగా అభివర్ణించారు. ఆర్ట్స్ అండ్ కామర్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఆర్.పి.కర్మాకర్ పరిశోధన ప్రదర్శనను అభినందించారు. గాంధేయ అధ్యయన కేంద్రం డైరెక్టర్ డాక్టర్ చల్లా రామకృష్ణ, సోషియాలజీ విభాగాధిపతి డాక్టర్ వి శ్రీమన్నారాయణ మూర్తి, డాక్టర్ ఎబిఎస్‌వి రంగారావు, డాక్టర్ ధర్మాన రామారావు, డాక్టర్ చల్లా కృష్ణవీర్ అభిషేక్ తదితరులు పాల్గొన్నారు

# ఫార్మా విద్యార్థులకు తీపి కబురు




**నాడు - నేడు పనులలో హాస్టల్ నిర్మాణం**
**నెరవేరిన 71 సంవత్సరాల కల**
**172 మంది విద్యార్థులకు వసతి సౌకర్యం**

**ఏయూ న్యూస్, జూలై :** ఆంధ్రవిశ్వవిద్యాలయంలో ఫార్మా కోర్సు 1937లో ఏర్పాటు చేశారు. ఈ కోర్సు ఒక శాఖగా 1951లో రూపుదిద్దుకుంది. ఫార్మసీ విభాగానికి 1975లో ప్రత్యేక ఫ్యాకల్టీ ఏర్పాటు చేశారు. 2006లో కాలేజి ఆఫ్ ఫార్మాగా రూపుదిద్దుకుంది. మొదట్లో బీఎస్సీ హానర్స్ డిగ్రీ ఆఫ్ కెమికల్ టెక్నాలజీ, స్పెషలైజేషన్ ఆఫ్ ఎంఎస్సీ కెమికల్ టెక్నాలజీ ఉండేది. ప్రత్యేక విభాగం ఏర్పాటు చేసిన తరువాత 1951లో బీ ఫార్మసీ కోర్సు ఫౌండర్ హెడ్ ఆఫ్ ది డిపార్ట్‌మెంట్ ప్రొఫెసర్ ఎస్. రంగస్వామి ఆధ్వర్యంలో కోర్సు ఏర్పాటు చేశారు. బీఫార్మసీలో 40 మంది విద్యార్థులకు అడ్మిషన్ కల్పిస్తున్నారు. ఫార్మా-డి లో 30 మందికి ఫార్మా-డి(పి.బి.) 10, ఎంఫార్మా ఫార్మాసూటికల్ టెక్నాలజీ, 10 ఎంఫార్మ్ ఫార్మాసూటికల్ బయో టెక్నాలజీ 10 ఎంఫార్మ్ ఫార్మాసూటికల్ కెమిస్ట్రీ 10, ఎంఫార్మ్ ఫర్మాసూటికల్ అండ్ ఫుడ్ అనాలసిస్ 10, ఎంఫార్మ్ ఫార్మకాలజీ 10, ఎంఫార్మ్ ఫార్మసీ ప్రాక్టీస్ 18, ఎంఫార్మ్ ఫార్మాసూటికల్ ఎనాలసిస్ అండ్ డ్రగ్ రెగ్యులేటరీ ఎఫైర్స్ 18 మంది విద్యార్థులకు అడ్మిషన్ కల్పిస్తున్నారు. అలాగే పీహెచ్‌డీ ఫుల్ టైం, పార్ట్ టైంలో కూడా అడ్మిషన్లు కల్పిస్తున్నారు.

విద్యార్థులకు ఉపాధి అవాకాశాలు

ఫార్మాలో యూజీ, పీజీ చేసిన విద్యార్థులకు పలు ఫార్మా కంపెనీలు ఉపాధి అవాకాశాలు కల్పిస్తున్నాయి. వీటిలో భాగంగా ఫార్మాసూటికల్ కెమికల్ ఫుడ్ అండ్ కాస్మొటిక్ ఇండస్ట్రీస్, డ్రగ్ రీసెర్చ్ లేబరేటరీస్ అండ్ ఇనిస్టిట్యూషన్స్, యూనివర్సిటీలలో ఫ్యాకల్టీలుగా అవకాశాలు కల్పిస్తున్నారు. అలాగే డ్రగ్ అండ్ కంట్రోల్ ఎడ్మినిస్ట్రేషన్‌లోనూ ఉపాధి కల్పిస్తున్నారు. అలాగే హాస్పిటల్స్ మరియు రిటైల్ ఫార్మసీలో కూడా ఉపాధి అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. ఈ నేపథ్యంలో ఈ కోర్సు చేసే విద్యార్థులకు మంచి డిమాండ్ కలిగి ఉంది.

పరిశోధనలో కూడా ప్రత్యేక విభాగం

ఆంధ్ర విశ్వవిద్యాలయం కాలేజి ఆఫ్ ఫార్మాసూటికల్ సైన్సెస్ విభాగంలో పరిశోధనకు మంచి ప్రాముఖ్యత కలిగి ఉంది. ఇక్కడ పలు ప్రాజెక్టులు విజయవంతంగా నిర్వహించారు. ఈ ప్రాజెక్టులో భాగంగా హిందూ మహా సముద్రంలోని, సముద్ర జీవులనుండి ఫార్మాకో డైనమిక్ ఏజెంట్లు డిఓడీ నేషనల్ ప్రాజెక్టు విజయవంతంగా నిర్వహించారు. అలాగే స్వదేశీ సహజ ఉపరితలాల నుండి అరుదైన ఆర్టినోమైసెట్ లను ఉత్పత్తి చేసే యాంటి బయోటిక్‌లపై పరిశోధన ఏఐసీటీఇ ద్వారా నిర్వహించారు. సోలిడ్ స్టేట్ ఫెర్మెంటేషన్ టెక్నిక్, టెక్నాలజీ అభివృద్ధి మరియు పుల్లనేస్ ఆప్టిమెజేషన్‌పై అధ్యయనాలు నిర్వహించారు. అలాగే యాంటీ ఆంజినల్ సంబంధిత ఔషధాల నోటి నియంత్రిత విడుదల, డ్రగ్ డెలివరీ సిస్టమ్ సాంకేతిక అభివృద్ధిపై ఏఐసీటీఇ ప్రాజెక్టు నిర్వహించారు. పారిశ్రామిక సిబ్బందికి శిక్షణ సమన్వయంపై ప్రొజక్టు నిర్వహించారు. ఏఐసీటీఇ - ఐఐపిసి నిధులు మంజూరు చేసింది. సాంకేతిక అభివృద్ధి మరియూ బదిలీ కోసం డ్రగ్ డెలివరీ సిస్టమ్ బయో ఫార్మాసూటిక్స్ లేబొరెటిక్ బలోపేతం చేయడంపై ఏఐసీటీఇ ద్వారా ప్రాజెక్టు చేశారు. ఆస్మా చికిత్స కోసం ఆయుర్వేదంలో ఉపయోగించే మొక్కల సారాంసాల నుండి యాంటి స్ట్రెస్ ఫార్ములేషన్ అభివృద్ధిపై ఏఐసీటీఇ ద్వారా ప్రాజెక్టు నిర్వహించారు. మధుమేహం కాలేయ రుగ్మతలలో ఉపయో గించే కొన్ని మొక్కల ఔషధాల యొక్క ఫైటో కెమికల్స్, బయోలజికల్ మూల్యాంకనం, సూత్రీకరణ అభివృద్ధిపై యూజీసీ ద్వారా ప్రాజెక్టు విజయవంతంగా చేశారు.

పేలవంగా కరిగే ఔషధాల నోటి జీవలభ్యతను మెరుగు పరచడానికి నిపిడ్ ఆధారిత సూత్రీకరణ రూపకల్పన, ఏఐసీటీఇ ఇచ్చిన ప్రొజక్టు నిర్వహించారు.






వైస్ ఛాన్సలర్ ఆచార్య పీవీజీడీ ప్రసాదరెడ్డి చొరవతో ప్రత్యేక హాస్టల్ ఏర్పాటు.

సుమారు 120 మంది పైగా చదువుతున్న ఫార్మా కళాశాలకు ఇంత వరకూ హాస్టల్ సౌకర్యం లేదు. ఇక్కడి విద్యార్థులు ఇతర హాస్టల్‌లో ఉంటూ చదువుకుంటున్నారు. ఈ నేపథ్యంలో ఏయూ వీసీ ఆచార్య పీవీజీడీ ప్రసాదరెడ్డి ఈ కళాశాలను పరిశీలించారు. ఈ విద్యార్థులకు ప్రత్యేక హాస్టల్ సదుపాయం కల్పించాలని ప్రిన్సిపాల్ ఆచార్య రాజేంద్ర ప్రసాద్, అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ కృష్ణ మంజరి పవర్‌లు తెలియజేశారు. అలాగే విద్యార్థులు కూడా ఫార్మా కళాశాలకు ప్రత్యేక హాస్టల్ ఏర్పాటు చేయాలని వీసీకి విన్నవించుకున్నారు. ఈ మేరకు ఏయూ చీఫ్ ఇంజినీర్ ఆర్ శంకరరావును పిలిచి హాస్టల్ నిర్మాణానికి ప్రతిపాదనను నాడు-నేడులో తయారు చేయాలని వీసీ ఆదేశించారు. అలాగే ఖాళీగా ఉన్న భవనాన్ని కూడా పరిశీలించాలని సూచించారు. ఫార్మాకళాశాల పక్కనే ఉన్న ఆధునీకరించినట్లైతే విద్యార్థుల కు మంచి వసతి చేకూర్చ వచ్చని వీసీ కి ప్రతిపాదనలు చేశారు. వెంటనే నాడు - నేడు లో పనులు ప్రారంభించి విద్యార్థు లకు వసతి సదుపాయం కల్పించాలని ఉత్తర్వులు జారీ చేశారు. అలాగే ఈ భవనాన్ని రెండంతుస్తులు నిర్మాణం చేయడానికి ఎగ్జిక్యూటివ్ సమావేశంలో ప్రవేశపెట్టి సభ్యుల తీర్మానం తరువాత ఈ పనులు చేపట్టారు. ఫార్మాసీ గర్ల్స్ హాస్టల్‌కు ఎగ్జిస్టింగ్ గ్రౌండ్ ఫ్లోర్ ఉండగా మరో రెండు ఫ్లోర్లు నిర్మాణం చేపట్టారు. గ్రౌండ్ ఫ్లోర్‌లో 13 గదులు, ఒక డైనింగ్ హాల్, రెండు వాష్‌రూమ్‌లు, వాషింగ్ మెషిన్ రూమ్ ఒకటి ఏర్పాటు చేశారు. అలాగే ఫస్ట్ ఫ్లోర్‌లో 15 రూమ్‌లు, 2 వాష్ రూమ్‌లు, ఒక బట్టలు ఉతుక్కొనే రూమ్ ఏర్పాటు చేశారు. సెకండ్ ఫ్లోర్‌లో 7 డబుల్ రూమ్‌లు, రెండు వాష్‌రూమ్‌లు మరొకటి వాషింగ్ రూమ్ ఏర్పాటు చేశారు. ఈ హాస్టల్ నిర్మాణం వలన 172 మందికి వసతి సౌకర్యం లభిస్తుంది.



ఇక్కడ ప్రత్యేక వంట శాలలు కూడా ఏర్పాటుకు చీఫ్ వార్డెన్ డాక్టర్ ఏ కృష్ణమంజరి పవార్ ప్రత్యేక చర్యలు చేపట్టారు. అలాగే ప్రత్యేక మహిళా సెక్యూరిటీని కన్సెల్టెన్సీ ద్వారా ఏర్పాటు చేశారు. ఇక్కడ ఎలక్ట్రానిక్, ఐఓటీ బేస్డ్ హాస్టల్‌గా తీర్చి దిద్దుతున్నారు. అలాగే సోలార్ ప్లాంట్ విద్యార్థులకు వాషింగ్ మెషిన్‌లు, అందుబాటులోకి తెచ్చారు. గత 71 సంవత్సరాలనుండి విద్యార్థులకు హాస్టల్ వసతి లేదు. ఏయూ వైస్ ఛాన్సలర్ ఆచార్య పి.వి.జి.డి. కృషితో విద్యార్థులకు ఐఓటీ బేస్డ్ హాస్టల్ అందుబాటులోకి తేవడంపట్ల అభినందనలు తెలిపారు.

చాలా మంది వైస్ ఛాన్సలర్లు వచ్చినప్పటికీ ఈ సమస్యను పట్టించుకోలేదని ప్రస్తుతం వీసీ ఆచార్య ప్రసాదరెడ్డ తమ కళాశాల విద్యార్థులకు హాస్టల్ వసతి సమకూర్చి విద్యార్థుల సమస్యను తీర్చారని, కళాశాల పక్కవే హాస్టల్ ఏర్పాటు చేయడం వల ప్రయోగ శాల నుండి కొద్దిగా ఆలస్యమైనా హాస్టల్‌కు చేరుకొనే విధంగా ఈ హాస్టల్ ఉందని చీఫ్ వార్డెన్ ఏ కృష్ణమంజరి పవార్ తెలిపారు.









# గిరిజనుల పాలిట ఆరాధ్యుడు అల్లూరి

భారత స్వతంత్ర ఉద్యమంలో అల్లూరి సీతారామరాజు 1897 జూలై నుండి 1924 వరకూ బ్రిటిష్ పాలకులతో సాయుధ పోరాటం నిర్వహించారు. స్వతంత్ర ఉద్యమంలో ఒక ప్రత్యేక అధ్యాయంగా సీతారామరాజు చరిత్ర నిలిచింది. స్వతంత్రం కోసం ప్రాణాలు అర్పించిన మహా యోధుడు అల్లూరి సీతారామరాజును నేటికి ప్రజలు హృదయాల్లో నిలిచిపోయారు.

అల్లూరి 1897 జూలై 4న విశాఖ జిల్లా పాండ్రంగిలో జన్మించారు. అల్లూరి సీతారామరాజును ముద్దుగా చిట్టిబాబు అని పిలిచే వారు. అల్లూరికి సీతమ్మ అనే సోదరి సత్యనారాయణ రాజు అనే సోదరుడు ఉన్నారు. తల్లి సూర్యనారయణమ్మ, తండ్రి వెంకటరామరాజు, తండ్రి వెంకటరామరాజు స్కూల్ ఫైనల్ వరకూ చదివారు. ఈయనకు చిత్రకళలోనూ, ఫొటో గ్రఫి లోనూ అభిరుచితో ఉండేవారు. 1902లో సీతారామరాజు తండ్రి రాజమండ్రిలో స్థిరపడి ఫొటో గ్రాఫర్‌గా పనిచేస్తూ మంచి పేరు తెచ్చుకున్నారు. 1908లో గోదావరి పుష్కరాల సందర్భంగా ప్రబలిన కలరా వ్యాదికి గురై సీతారామరాజు తండ్రి మృతి చెందారు. ఆరో తరగతి చదువుతున్న సీతారామరాజు, చిన్న వయసులోనే పెను మార్పులు సంభవించాయి. స్థిరాదాయం లేక, పేదరికం వలన, కుటుంబం అష్టకష్టాలు పడింది. స్థిరంగా ఒకర చోట ఉండలేక వివిధ ప్రదేశాలకు వెళ్లి నివశించాల్సి వచ్చింది. అల్లూరి సీతారామరాజు పినతండ్రి రామకృష్ణం రాజు ఆ కూటుంబాన్ని ఆర్థికంగా ఆదుకొనేవారు. ఆర్థిక ఇబబందుల వలన, సీతారామరాజు, చదువుపై ప్రభావం చూపింది. 1909లో భీమవరం దగ్గర కొవ్వాడ గ్రామానికి నివాసం మార్చుకున్నారు. భీమవరం మిషన్ ఉన్నత పాఠశాలలో మొదటి ఫారంలో చేరి రోజు కొవ్వాడ నడచి వెళ్లేవారు. అనేక ఇబ్బందుల వలన చదువు మందగించి ఆ సంవ్సతరం మొదటి ఫారంలో ఫెయిల్ అయ్యారు. అనంతరం నర్సాపురం దగ్గర చించినాడ అనే గ్రామంలో స్నేహితుడి ఇంటిలో గుర్రపు స్వారీ నేర్చుకున్నారు. 1911లో రాజమహేంద్ర వరంలో ఆరో తరగతి 1912 తూర్పు గోదావరి జిల్లా రామచంద్రాపురంలో 7వ తరగితిలో ఉత్తీర్ణులయ్యారు. 1912లో కాకినాడ, పిఠాపురం రాజా పాఠశాలలో 8వ తరగతిలో చేరారు. ప్రముఖ కాంగ్రెస్ నేత, మద్దూరి అన్నపూర్ణయ్య అక్కడ ఆయనకు సహకారం అందించారు. తల్లి, తమ్ముడు, చెల్లి తూర్పు గోదావరి జిల్లా తునిలో నివాసం ఉండేవారు. తరువాత పాయకరావుపేటకు నివాసం మారారు. రామరాజు 14వ ఏట అన్నవరంలో ఉపనయనం జరగింది. ఆ తరువాత కుటుంబ మొత్తం పాండ్రంగి వెళ్లి పోయారు. అక్కడి నుండి అల్లూరి విశాఖ పట్నంలో 9వ తరగతి (ఫోర్త్ ఫారం) చేరారు. అక్కడ కలరా వ్యాది సోకడం వలన సరిగా చదవలేక పోవడం వలన పరీక్ష తప్పారు. మరుచటి ఏడు నర్సాపురంలో మరళా ఫోర్త్ ఫారంలో చేరారు. ఆ సమయలో పలు గ్రామాలు సందర్శించే నేపథ్యంలో పినతండ్రి మందలించేవారు. అనంతరం ఉత్తీర్ణత సాధించి ఫిఫ్త్ ఫారంలో చేరారు. ఇప్పుడు కూడా పాఠశాలకు వెళ్లకుండా గ్రామాంతరాలు తిరగడం వలన ప్రధానోపాధ్యాయులు కూడా సీతారామరాజును మందలించిన సంఘటనలు ఉన్నాయి. దీంతో బడి శాశ్వతంగా మానేశారు. పలు గ్రామాలు తిరుగుతున్న నేపథ్యంలో చుట్టుపక్కల కొండలు, అడవులు తిరుగుతూ గిరజ జీవన విధానాన్ని గమనిస్తుండేవాడు. ఈ సమయంలో ధారకొండ, కృష్ణదేవి పేట ప్రాపంతాలను సూచారు. ఈ సమయంలో వత్సవాయి నీలాద్రి వద్ద జోతిష్యం, వాస్తు శాస్త్రం, హటకోగ కవిత్వం నేర్చుఉకున్నారు. సూరి అబ్బయ్య శాస్త్రి వద్ద సంస్కృతం, ఆయుర్వేదం నేర్చుకున్నారు. చిన్ననాటి నుండి సీతారామరాజులో దైవభక్తి, నాయకత్వ లక్షణాలు, దాన గుణం అధికంగా ఉండేది. నిత్యం దైవ పూజ చేసేవారు. తుని సమీపంలో ఉన్న సీతమ్మ కొండపై రామలింగేశ్వరాలయంలో కొంత కాలం యోగ సాధన చేశారు. తన మిత్రుడు పి. సూర్యనారాయణ రాజుతో కలిసి మన్య ప్రాంతాల్లో పర్యటించారు. దాఏవాలయాల్లోను, కొండలపైనా రాత్రి పూట ధ్యానం చేశారు. అన్ని కాలాల్లోనూ భారతీ సంస్కృతీ సంప్రదాయాలను విడనాడకుండా శ్రద్ధగా పాటించే వారు.

## ఉత్తర దేశ యాత్ర

1016, ఏప్రిల్ 26న బెంగాల్ సురేంద్రనాథ్ బెనర్జీ వద్దకు అతిథిగా వెళ్లారు. అక్కడ జరిగిన లక్నో కాంగ్రెస్‌కు హాజరయ్యారు. కాశీలో ఉండి కొంత కాలం సంస్కృతం అధ్యయనం చేశారు. ఈ యాత్రలో బరోడా, ఉజ్జయిని, అమృత్‌సర్, హరిద్వారా, బరదీనాథ్, బ్రహ్మ కపాలం సందర్శించారు. బ్రహ్మ కపాలంలో సన్యాసి దీక్ష స్వీకరించి, యోగిగా తిరిగి వాచ్చరు. ఈ యాత్రలో అనేక భాషలు, విద్యలు అభ్యసించారు. గృహ వైద్య గ్రంథం, అశ్వ శాస్త్రం, గజ శాస్త్రం, మంత్రపుష్ప మాల, రసాయన ప్రకక్రియల వంటి విషయాలను స్వయంగా రచించి, భద్రపరిచారు. అక్కడి నుండి కృష్ణదేవి పేట చేరుకొని దగ్గరలో ఉన్న దారకొండపై కొన్నాళ్లు ధ్యానం చేశారు. బ్రిటిషు వారి దురాగతాలు ఏజెన్సీలో ఎక్కువగా ఉన్నందున గిరిజనులు శ్రమదోపిడి స్త్రీల జీవితాలు దుర్భరంగా ఉండేవి. వ్యవసాయం చేసుకుంటున్న గిరిజనులపై రక్షిత అటవీ ప్రాంతం పేరుతో పోడు వ్యవసాయం చెట్లు నరకడం నిషేధించారు. దీని వలన గిరిజనులు జీవనాధారం కోల్పోయే పరిస్థితి ఏర్పడింది. అలాగే అటవీ ఉత్పత్తులు కూడా బ్రిటిష్ అధికారులు అడ్డుకున్నారు. దీని వలన గిరిజనులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ నేపథ్యంలో అల్లూరి గిరిజనుల్లో చైతన్యం తీసుకొచ్చేందుకు పలు సమావేశాలు ఏర్పాటు చేసి, వారిలో విప్లవ భావాలు తీసుకు వచ్చారు.

## బ్రిటిషు వారిపై తిరుగుబాటు

1922 ఆగస్టు 22న చింతపల్లిలో తిరుగుబాటు ప్రారంభించారు. తొలిసారిగా చింతపల్లి పోలీసు స్టేషన్‌పై గిరిజనులతో పాటు అల్లూరి దాడి చేసి, పోలీసు స్టేషన్‌లో ఉన్న రికార్డులు ధ్వంసం చేసి, తుపాకులు, మందు గుండు సామగ్రి తీసుకు వెళ్లి పోయారు. ఏ ఏ సామగ్రి తీసుకు వెళ్లారో పోలీసు స్టేషన్‌లోని పుస్తకంపై రాసి అల్లూరి సంతకం చేశారు. ఆ సమయంలో ఏ పోలీసు అధికారిని ఏమీ చెయ్యలేదు. ఆగస్టు 23న కృష్ణదేవి పేటలో ఉన్న పోలీసు స్టేషన్‌ను ముట్టడించి అక్కడ కూడా పలు మందుగుండు, పేలుడు పదార్థాలు, తుపాకులు చేజిక్కించుకొని వెళ్లిపోయారు. మరుచటి రోజు రాజొమ్మంగి పోలీసు స్టేషన్‌పై దాడి చేసి, అక్కడ బందీగా ఉన్న వీరయ్య దొరను విడిపించి, అక్కడ కూడా మందుగుండు, తుపాకులు, వశం చేసుకున్నారు. వరుస దాడులతో దెబ్బతిన్న బ్రిటిషు ప్రభుత్వం విప్లవ దళాన్ని అంతంచేసే విధంగా ఇద్దరు బ్రిటిషు అధికారులను నియమించారు. వీరిరువురు అడవుల్లో సీతారామరాజును పట్టుకొనేందుకు గాలింపు చర్యలు చేపట్టారు. వీరు దట్టమైన అడవిలో ప్రవేశించగా సీతారామరాజు దళం, గొరిల్లా యుద్ధరీతిలో బ్రిటిష్ అధికారులు ఇద్దరిని హతమార్చారు. మిగితా బ్రిటిష్ అధికారులు చెల్లా చెదురై పారిపోయారు. అల్లూరి సీతారామరాజు విప్లవ దళంపట్ల ప్రజల్లో మరింత ఆధరణ పెరిగింది. అడ్డ తీగలలో పోలీసు స్టేషన్‌పై జరిపిన దాడి గురించి సీతారామరాజు ముందే సమాచారం ఇచ్చారు. అనంతరం చెప్పిన ప్రకారం, చెప్పిన సమయానికి దాడి చేశారు. అదే విధంగా రంపచోడవరం, తదితర ప్రాంతాల్లో అల్లూరి సీతారామరాజు దళం దాడి చేసి, ముఖా ముఖి పోరాటం చేసేవారు. డిసెంబర్ 6న సీతారామరాజు విప్లవ దళానికి బ్రిటిషు అధికారుల నాయకత్వంలో పోరాటం జరిగిది ఈ పోరాటంలో బ్రిటిషు వారి ఫిరంగులు శక్తివంతమైన బాంబుల వలన సీతారామరాజు దళంలో కొందరు మృతి చెందారు. ఇది చాలా భీకరమైన పోరాటంగా పేర్కొంటారు. తరువాత కొన్నాళ్ల పాటు ఈ దళం, ఎటువంటి కార్యకలాపాలు లేకుండా స్తబ్దుగా ఉండిపోయారు. ఐతే అల్లూరు సీతారామరాజు మృతి చెందాడని బ్రిటిషు వారిలో పుకార్లు రేకెత్తించారు. ఐనా అనుమానం తీరక సీతారామరాజు పట్టించిన వారికి బ్రిటిషు వారు బహుమతిని ప్రకటించారు.

## అన్నవరంలో ప్రత్యక్షం

కొన్నాళ్ల తరువాత అన్నవరంలో అల్లూరి ప్రత్యక్షమైనట్లు ప్రచారం జరిగింది. ఈ ప్రచారం జరిగినట్లే అల్లూరి సత్యనారాయణ స్వామి కొండపైకి వెళ్లి స్వామివారిని దర్శించుకొని అక్కడ పాత్రికేయులతో మాట్లాడారు. ఆయన మాట్లాడిన మాటలను ఆంధ్ర పత్రిక దిన పత్రికలో ప్రచురణ అయ్యింది. ఇది చూసిన బ్రిటిషు అధికారులు సీతారామరాజును అన్నవరంలో ఆదరించినందుకు జరిమానా పన్ను విధించారు. ఇది తెలుసుకున్న అల్లూరి కలెక్టర్‌కు సమాచారం పంపారు. శంకవరంలో ఉంటానని, తనను కలవవలసిందిగా కలెక్టర్‌కు సమాచారం పంపారు. ఐతే కలెక్టర్ అల్లూరిని కలిసేందుకు సాహసిచలేకపోయారు. ఈ విషయం కూడా ప్రముఖ పత్రికలో ప్రచురణ జరిగింది. ఈ నేపథ్యంలో అల్లూరి గొరిల్లా దళానికి బ్రిటిషు సైన్యానికి పూర్తి వైరం రూపు దాల్చింది. గూడఛారి వ్యవస్థను కూడా బ్రిటిష్ అధికారులు తయారు చేసి, గొరిల్లా దళాల సమాచారం తెలుసుకొనే విధంగా చర్యలు తీసుకున్నారు. ఎలాగైనా సీతారామరాజును పట్టుకొని లొంగ దీసుకోవాలని బ్రిటిషు అధికారులు నిరంతరం అడవి మార్గాలను, గ్రామాలను సందర్శించి, అచూకీ కొసం ఆరా తీసేవారు.

## అల్లూరి మరణం

మన్యానికి సెపషల్ కమిషనర్‌గా రూథర్ ఫార్డ్ నియమితులయ్యారు. ఇతను విప్లవాలను అణగదొక్కడంలో చాలా నిపుణుడు అతి సాహసి ఐన రూథర్ ఫర్డ్ మన్యం వీరులను ముప్పు తిప్పలు పెడుతూ ఆహార దాన్యాలు కొల్లగొట్టడ, శిక్షించడం, విప్లవ కారులను హతమార్చడం వంటి దుశ్చర్యలకు పాల్పడే వారు. రూథర్ ఫర్డ్ పలు గ్రామాలు పర్యటిస్తూ మంపకు వచ్చారు. అక్కడ ఉన్న ప్రజలకు అల్టిమేటం జారీ చేశారు. సీతారామరాజు జాడ చెప్పకపోతే కాల్చి చంపుతామని అక్కడి హుకుం జారీ చేశారు. అల్లూరి సీతారామరాజు కొయ్యూరు గ్రామ సమీపంలో ఒక ఏటి వద్ద కూచొని పశువుల కాపరి ద్వారా తనున్న చోటును కబురు పంపారు. ఐతే రాజును పోలీసులు చుట్టుముట్టి బంధించారు. అల్లూరి సీతారామరాజును ఒక చెట్టుకు కట్టివేసి, ఎటువంటి విచారణ లేకుండా గుడాల్ కాల్చి చంపాడు. సీతారామరాజు తల్లికి కూడా రాజు మరణ వార్త తెలియజేయలేదు. మే 8న సీతారామరాజు దేహానికి ఫొటో తీయించి దహనం చేశారు. అతి తక్కువ వయసులోనే అల్లూరి సీతారామరాజు అమర వీరుడయ్యారు. ఇప్పటికీ అల్లూరి సీతారామరాజు సమాది కృష్ణదేవి పేటలో ఉంది.

## ఏయూలో అల్లూరి పాలరాతి విగ్రహం

**ఏయూ న్యూస్, జూలై :** ప్రభుత్వ సహకారంతో అల్లూరి సీతారామరాజు చరిత్ర ఆదివాసీ అధ్యయన కేంద్రాన్ని ఆంధ్ర విశ్వవిద్యాలయంలో ఏర్పాటు చేస్తున్నారు. ఈ నెపథ్యంలో ఏయూ కాలేజి ఆఫ్ లా ఆవరణలో అల్లూరి సీతారామరాజు 125వ జయంతి పురస్కరించుకొని అల్లూరి పాలరాతి విగ్రహాన్ని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వీసీ ఆచార్య ప్రసాదరెడ్డి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ముఖ్య మంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సూచనలతో ఆంధ్ర విశ్వవిద్యాలయంలో అల్లూరి సీతారామరాజు అధ్యయన కేంద్రం అభివృద్ధి చేయనున్నట్లు వీసీ పేర్కొన్నారు. కేంద్రం సేవలు వేగవంతం చేస్తామని ప్రధాన మంత్రి నరేంద్రమోడీ సూచించిన విధంగా డిజిటల్ విద్యను ప్రోత్సహిస్తూ, త్వరలో అరకు, పాడేరుల్లో ఏయూ డిజిటల్ పీజీ సెంటర్లను ఏర్పాటు చేస్తుందన్నారు. వీటిలో అల్లూరి అధ్యయన కేంద్రంతో అను సంధానం చేస్తూ మన్యం అల్లూరి, ఆదివాసీలపై విస్తృత స్థాయి పరిశోధన చేయనున్నట్లు తెలిపారు. యువతరానికి స్ఫూర్తిని కలిగించే నాయకుడిగా అల్లూరి సీతారామరాజు నిలుస్తారని పేర్కొన్నారు. ఈ విగ్రహం ఆవిష్కరణలో నెడ్ క్యాప్‌చైర్మన్ కె. కె. రాజు, రెక్టార్ ఆచార్య కె. సమత, ఏయూ మాజీ వీసీ ఆచార్య. జీవిఎన్ రాజు, ఏయూ పాలక మండలి సభ్యులు ఆంజనేయ వర్మ, ఎస్.వి.ఎస్.ఎస్. రామచంద్రరాజు, డాక్టర్ కరణం సత్యనారాయణ, యు.రామకృష్ణరాజు, పాలక మడలి సభ్యులు ఆచార్య టి. శోభశ్రీ, డాక్టర్ ఎ. కృష్ణమంజరి పవర్, ఆచార్య జేమ్స్ స్టీఫెన్, ప్రిన్సిపాల్స్, ఆచార్యులు, పరిశోధకులు, విద్యార్థులు, ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రతిభకు తగిన ప్రతిఫలం ఏయూలోనే సాధ్యం




ఆంధ్ర విశ్వవిద్యాలయంలో కాలేజి ఆఫ్ ఆర్ట్స్ అండ్ కామర్స్ అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న సోషల్ వర్క్ విభాగం హెడ్ డాక్టర్ ఎస్. హరనాథ్ అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పదోన్నతి లభించింది. ఆంధ్ర విశ్వవిద్యాలయంలో 1983 -85లో పోస్టు గ్రాడ్యుయేషన్ చేశారు. 1996లో పీహెచ్‌డీ పూర్తి చేశారు. అనంతరం 2008లో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా బాధ్యతలు స్వీకరించారు. 14 సంవత్సరాల తరువాత 2022లో వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి చొరవతో ఆయనకు అసోసియేట్ ప్రొఫెసర్‌గా పదోన్నతి లభించింది.

## శ్రమతో పాటు ప్రతిభ

డాక్టర్ ఎస్. హరనాథ్ 2016లో రాష్ట్రపతి చేతులమీదుగా జాతీయ స్థాయి త్తమ ఎన్ఎస్ఎస్ అధికారిగా అవార్డు అందుకున్నారు. అలాగే 2015లో రాష్ట్ర స్థాయి





ఎన్ఎస్ఎస్ ఉత్తమ అధికారిగా, 2020లో రాష్ట్ర స్థాయి ఉత్తమ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటం ˆగాను అవార్డులు అందుకున్నారు. యునిసెఫ్ సహకారంతో విశాఖపట్నం పాడేరు ప్రాంతాల్లో కమ్యూనిటీ ఎంగేజ్‌మెంట్ మీద ఎన్ఎస్ఎస్ వలంటీర్ల సహకారంతో కమ్యూనిటీ డవలప్‌మెంట్ ప్రోగ్రామం నిర్వహణపై ప్రొజుక్టు నిర్వహిస్తున్నారు. ఇంత వరకూ ఆయన 22 పేపర్లు ప్రచురణ అయ్యాయి. అలాగే ఆర్ట్స్ కళాశాల వార్డెన్‌గాను, స్పందన కో ఆర్డినేటర్ గాను, జలశక్తి అభియాన్ కో ఆర్డినేటర్ గాను, ఏక్ భారత్ శ్రేష్ట భారత్ నోడల్ ఆఫీసర్ గాను, రాష్ట్ర స్థాయి చైల్డ్ వెల్ఫేర్ సెలక్షన్ కమిటీ మెంబర్‌గా నామినేట్ అయ్యారు. ఇవన్నీ ఆంధ్రా యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి ప్రోత్సాహంతోనే లభించాయి.

–డాక్టర్ ఎస్. హరనాథ్,
సోషల్ వర్క్ విబాగం హెడ్,
ఆంధ్రా యూనివర్సిటీ

# క్రీడల్లో ప్రతిభతోనే ఉన్నత స్థానాలు



ఆంధ్ర విశ్వవిద్యాలయం డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ అండ్ స్పోర్ట్స్ సైన్సెస్ విభాగం కాజేజి ఆఫ్ ఆర్ట్స్ అండ్ కామర్స్‌లో ఒక విభాగం. ఈ విభాగం హెడ్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్న డాక్టర్ అలహరి పల్లవి అసిస్టెంట్ ప్రొఫెసర్ నుండి అసోసియేట్ ప్రొఫెసర్‌గా సీఐఎస్‌లో పదోన్నతి పొందారు. డాక్టర్ పల్లవి వాలీబాల్, బాస్కెట్ బాల్ క్రీడల్లో సౌత్‌జోన్ యూనివర్సిటీ స్థాయిలో పాల్గొ న్నారు. ఈమె డీఎస్‌సీ ఎంపికై వ్యాయామ విద్య ఉపాధ్యాయురాలిగా పనిచేశారు. అనంతరం 2006లో ఆంధ్ర విశ్వవిద్యాలయంలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా బాధ్యతలు స్వీకరించారు. ఎంపీఈడీలో పీహెచ్‌డీ చేశారు. అలాగే ఎంబీఏ, పీజీ డిప్లమో ఇన్ యోగా, పీజీ డిప్లమో ఇన్ యోగా తెరఫీ, డిప్లమో ఇన్ జర్మన్, ఎమ్మెస్సీ యోగా తెరపీ చదివారు. ప్రస్తుతం డాక్టర్ పల్లవి యోగాలో పీహెచ్‌డీ చేస్తున్నారు.

డాక్టర్ పల్లవి పర్యవేక్షణలో 20 మంది పరిశోధన చేస్తున్నారు. 6గురికి ఎంఫిల్ గైడెన్స్, 15 మంది పీహెచ్‌డీ గైడెన్స్, వీరు కాక ఈమె పర్యవేక్షణలో పరిశోధన చేస్తున్న మరో ఆరుగురు ఎంఫిల్ సబ్మిట్ చేయడానికి సిద్ధంగా ఉన్నారు.

డాక్టర్ పల్లవి ఆధ్వర్యంలో పలు జర్నల్స్ పబ్లిష్ అయ్యాయి. ప్రసిద్ధ జాతీయ, అంతర్జాతీయ జర్నల్స్‌లో భాగస్వామ్యంతో పాటు జాతీయ, అంతర్జాతీయ



మహిళా హాస్టల్ చీఫ్ వార్డెన్‌గా బాధ్యతలు స్వీకరిస్తున్న డాక్టర్ ఎ.పల్లవిని అభినందించిన రెక్టార్ ఆచార్య కె. సమత, ఈసీ మెంబర్ ఆచార్య శోభశ్రీ, డాక్టర్ ఎకెఎం పవార్

సదస్సుల్లో పాల్గొన్నారు. శరీర కొవ్వు పరిమాణం, మరియు నిష్పత్తులపై యోగా వ్యాయామం యొక్క ప్రభావంపై డాక్టర్ పల్లవి రాసిన జర్నల్ ప్రాచుర్యం పొందింది. టొరెంటోలో పబ్లిసిటీపై ఆరో ప్రపంచ కాంగ్రెస్‌లో ఒబెసిటీ బాలురపై కెనడాలో ప్రచురణ జరిగింది. పోషకాహారం యొక్క టోటల్ క్వాలిటీ, మేనేజిమెంట్ ఆఫ్ స్పోర్ట్స్‌లో అంతర్జాతీయ జర్నల్ ప్రచురణ జరిగింది. యోగాభ్యాసాల యొక్క కొన్ని అంశాలు అనే శీర్షికతో ఒక పత్రాన్ని రాసి ప్రెజెంట్ చేశారు. పెయిన్ మెడిసిన్‌పై యు.ఎస్.ఎ న్యూయార్క్‌లో 2018, అక్టోబర్ 17, 18 తేదీల్లో జరిగిన 5వ అంతర్జాతీయ కాన్ఫరెన్స్‌లో దీర్ఘకాలిక నొప్పి నిర్వహణ సదస్సులో పాల్గొన్నారు. హైదరాబాద్‌లో జరిగిన ప్రీ వరల్డ్ మిలటరీ గేమ్స్ సైంటిఫిక్ కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. ఏసియన్ జనరల్ ఆఫ్ స్పోర్ట్స్ పెర్‌ఫార్మెన్స్‌పై స్లీప్ ప్రభావం అనే వ్యాసం ప్రచురణ జరిగింది. క్రీడల్లో ఫిజికల్ ఎడ్యుకేషన్ మరియు కంప్యూటర్ సైన్స్‌పై పలు వ్యాసాలు ప్రచురణ జరిగింది. న్యూ ఢిల్లీలో జరిగిన జాతీయ సదస్సులో ఫిజికల్ మల్టి డిసిప్లినరీ అప్రోచ్‌పై ప్రసంగించారు. ఏడవ అంతర్జాతీయ సదస్సులో క్రీడలలో ఆర్టిఫిషియల్ న్యూరల్ నెట్ వర్క్‌పై పేపర్ ప్రచురించడం జరిగింది. అలగప్ప యూనివర్సిటీలో జరిగిన క్రీడా సాంకేతికత, నిర్వహణ, అనుబంధ శాస్త్రాల ఆధునిక పోకడలపై ప్రసంగించారు.

డాక్టర్ పల్లవి పలు సైంటిఫిక్ అవార్డులు కూడా అందుకున్నారు. అంబేద్కర్ యూనివర్సిటీ నిర్వహించిన ఉన్నత భారత అభియాన్ ఎన్ఎస్ఎస్ జాతీయ సెమినార్‌లో పాల్గొన్నారు. అలాగే సమగ్ర వికాస సంక్షేమ సంఘం (ఎస్‌వీడబ్ల్యూఎస్) డాక్టర్ బాబా సాహెబ్ భీమ్‌రావ్ అంబేద్కర్ యూనివర్సిటీలో నుండి అవార్డు అందుకున్నారు. ఏయూ పూర్వ విద్యార్థుల ఆర్గనైజింగ్ కమిటీ అవార్డు, న్యూఢిల్లీ నుండి భారత జ్యోతి అవార్డు, మదర్ థెరిసా ఎక్సలెన్సీ అవార్డు, ది బెస్ట్ సిటిజన్స్ ఆఫ్ ఇండియా అవార్డులు అందుకున్నారు.

కంట్రిబ్యూషన్ ఫార్మ్ అవార్డు కేటగిరీలో ఎక్సెలెన్స్ ఇన్ రీసెర్చ్ అవార్డు పొందారు. ప్రస్తుతం డాక్టర్ ఎ. పల్లవి ఏయూ కాలేజి ఆఫ్ ఆర్ట్స్ అండ్ కామర్స్ అసిస్టెంట్ ప్రిన్సిపాల్‌గాను, ఆంధ్రా యూనివర్సిటీ మహారాణి పేటలో ఉన్న మహిళా హాస్టల్ చీఫ్ వార్డెన్‌గాను, ఆంధ్రా యూనివర్సిటీ స్పోర్ట్స్ బోర్డు, మెంబర్ ఆఫ్ బోర్డ్ ఆఫ్ స్టడీస్ ఇన్ యూజీ, మెంబర్ ఆఫ్ బోర్డ్ ఆఫ్ స్టడీస్ ఇన్ పీజీ. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ యూనివర్సిటీ ఫిజికల్ ఎడ్యుకేషన్‌లో బోర్డ్ ఆఫ్ స్టడీస్ మెంబర్, ఏయూ స్పోర్ట్స్ బోర్డు సభ్యురాలిగాను, ఆదికవి నన్నయ యూవర్సిటీ స్పోర్ట్స్ బోర్డు మెంబర్ గాను, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ యూనివర్సిటీ స్పోర్ట్స్ బోర్డు మెంబర్‌గాను, ఎంపీఈడీ పరీక్షల నిర్వహణలో చీఫ్ సూపరింటెండెట్‌గాను, ఎన్.ఎ.టి.ఇ. ఎస్.ఎస్ సభ్యురాలిగాను, ఐఏసీఎస్ఎస్ సభ్యురాదలిగాను, ఉన్నారు. ఎంపీఈడీ, బీపీఈడీ, ఎంఫిల్, పీహెచ్‌డీ పరీక్షలకు పేపర్ సెట్టింగ్ చేశారు. పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం, కాకతీయ విశ్వ విద్యాలయం, ఉస్మానియా విశ్వ విద్యాలయం, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ యూనివర్సిటీ, ఆదికవి నన్నయ యూనివర్సిటీ, ఆచార్య నాగార్జున విశ్వ విద్యాలయం, శ్రీ కృష్ణ దేవరాయ విశ్వ విద్యాలయం, శ్రీ వెంకటేశ్వర విశ్వ విద్యాలయాలలో పేపర్ సెట్టింగ్ నిర్వహించారు. ఏయూ కాలేజి ఆఫ్ విమెన్ ఇంజినీరింగ్ వసతి గృహం వార్డెన్‌గాను, ఆంధ్ర విశ్వవిద్యాలయం క్రీడల ఎంపిక ప్రతనిధిగానూ, ఆంధ్ర విశ్వవిద్యాలయం ఇంటర్ కాలేజి టోర్నమెంట్ అబ్జర్వర్‌గాను, డిపార్ట్‌మెంట్ ఆఫ్ రీసెర్చ్ కమిటీ సభ్యులుగాను పనిచేశారు. డిపార్ట్ మెంట్ ఆఫ్ ఫజికల్ ఎడ్యుకేషన్ మెంబర్ గాను, ఏయూ అల్ముని ఆర్గనైజింగ్ కిమటీ మెంబర్‌గాను వ్యవహరిస్తున్నారు.

ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాదరెడ్డి సహకారంతో విభాగం మరింత అభివృద్ధి సాధిస్తుందని డాక్టర్ ఎ.పల్లవి అన్నారు. క్రీడలను ప్రోత్సహించడంతో పాటు ఆదునిక సదుపాయాలతో యూసిక్ భవనాన్ని వ్యాయామ విద్యా విభాగానికి అందించి, విద్యార్థులకు సరిపడా క్లాస్ రూమ్‌లు ఏర్పాటు చేశారన్నారు. తనకు ఎన్నో ఏళ్ల బట్టి అసోసియేట్ ప్రొఫెసర్ పదోన్నతి రావలసి ఉండగా వైస్ ఛాన్సలర్ ఆచార్య ప్రసాదరెడ్డి కృషితో వచ్చినందుకు ఆచార్య ఎ.పల్లవి కృతజ్ఞతలు తెలిపారు



విద్యార్థులకు దిశ యాప్‌పై అవగాహన కల్పిస్తున్న డాక్టర్ ఎ.పల్లవి



అసోసియేట్ ప్రొఫెసర్‌గా బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ ఎ. పల్లవిని అభినందిస్తున్న వ్యాయామ విద్యా విభాగం డైరెక్టర్ ఆచార్య ఎన్. విజయమోహన్, విద్యార్థులు

Chief Patron Prof. P.V.G.D. Prasada Reddy, Chief Editor Prof K.Samatha,Publisher Prof V. Krishna Mohan, Chief Advisor Prof James Stephen, Technical Adviser D.Sivakumar Reddy, Editorial Team Dr. Challa Rama Krishna, Prof. D.Lalitha Bhaskari, Dr. T.Vijaya Lakshmi, Mr. V.V.S.V Narasimham, Dr. Ch. Satyanarayana, Andhra University South Campus, Visakhapatnam, Andhra Pradesh, India, Pin: 530 003, Phone : 0891-284422